GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 283 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 03-06-2024 | పేజీలు : 4

అమరవీరుల స్తూపానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి

టి మీడియా. జూన్ 2,హైదరాబాద్:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి నివాళి అర్పించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమర వీరుల స్తూపానికి నివాళి అర్పించారు.

తెలంగాణను 3 జోన్లుగా విభజించాం

సీఎం రేవంత్ రెడ్డి

టి మీడియా. జూన్ 2,హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని సీఎం అన్నారు. ఆదివారం పరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో సిఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బానిస సంకెళ్లను తెంచి ప్రజాపాలనను అందిస్తున్నామని సిఎం తెలిపారు. దొరల తెలంగాణను ప్రజా తెలంగాణగా మార్చామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టామని వివరించారు. ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా తెలంగాణ చిహ్నం ఆవిష్కరిస్తామన్నారు. మూసీ సుందరీకరణ పథకం ద్వారా వెయ్యి కోట్లతో పరివాహక ప్రాంతం ఉపాధికల్పన జోన్ గా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్థిక క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే అభివృద్ధిలో రాజీలేని కృషి చేస్తామని.. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపేలా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

తెలంగాణ అంటే పోరాటం.. రాష్ట్ర చిహ్నంలో అది ప్రతిబింబించాలి

చిహ్నం ఒక జాతి చరిత్రకు అద్దం పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జై తెలంగాణ నినాదంతో ప్రసంగాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి .. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది చిహ్నంలో మాత్రమేనని తెలిపారు. తెలంగాణ అంటే ధిక్కారం, పోరాటం అని.. రాష్ట్ర అధికారిక చిహ్నంలో అది ప్రతిబింబించాలని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం నూతన చిహ్నాన్ని రూపొందించే పనిలో ఉందని వెల్లడించారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని నూతన చిహ్నాన్ని రూపొందించే పనిలో ఉన్నామని స్పష్టం చేశారు.

రైతును రాజును చేయడం మా సంకల్పం

రైతు బాగుంటే రాష్ట్రం పచ్చగా ఉంటుందని విశ్వసించే ప్రభుత్వం ఇది. గతంలో రైతుకు ఉచిత విద్యుత్, రుణమాఫీ చేసిన చరిత్ర మాది. ఆ ట్రాక్ రికార్డును ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తోంది. రైతుకు ఆర్థిక సాయం పథకంలో భాగంగా 69 లక్షల మందికి చెప్పిన మాట ప్రకారం రూ.7,500 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ఇటీవల అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇచ్చాం. ధాన్యం సేకరణ కోసం 7,245 కేంద్రాలు తెరిచాం. ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యం కొంటున్నాం. తరుగు విషయంలో రైతు నష్టపోకుండా చూస్తున్నాం. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాం.

గ్రీన్ తెలంగాణ..

స్వల్పకాలిక ఆలోచనలు కాదు%% దీర్ఘ కాలిక ప్రణాళికలతో భవిష్యత్ కు పునాదులు వేస్తున్నాం. మొత్తం తెలంగాణకు 'గ్రీన్ తెలంగాణ 2050 మాస్టర్ ప్లాన్' తయారు చేస్తున్నాం. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నాం. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఔటర్ రింగ్ రోడ్డు నుండి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతం సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్నది గ్రామీణ తెలంగాణగా నిర్ధారించాం. మూడు జోన్లలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి జరగాలి.. ఎక్కడ ఏ రకమైన మౌలిక సదుపాయాల కల్పన జరగాలన్నది ఈ మెగా ప్రణాళికలో విస్పష్టంగా ప్రకటిస్తాం.

మూసీ సుందరీకరణ..

మూసీ సుందరీకరణ పథకం ద్వారా పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్గా తీర్చిదిద్దబోతున్నాం. దీని కోసం ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను ఈ పథకం మరోస్థాయికి తీసుకువెళ్లుతుందనడంలో సందేహం లేదు. పర్యాటకం, ఆర్థికం, పర్యావరణం ఈ మూడు కోణాలు ఇందులో ఉన్నాయి. ఎగువన ఉన్న ఉమ్మడి రంగారెడ్డి, దిగువన ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లాలలో సాగునీటి వనరుగా కూడా మూసీ ఉపయోగపడుతుంది. ప్రజల అవసరాలకు తగ్గట్టు మెట్రో విస్తరణ ప్రణాళికను ప్రకటించాం. రీజినల్ రింగ్ రోడ్డు త్వరిత గతిన పూర్తికి ప్రయత్నిస్తాం. తక్కువ ఖర్చుతో, ఎక్కువ నీరు ఇవ్వగలిగే సాగునీటి ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పునరుజ్జీవనానికి అవసరమైన అన్ని నిర్ణయాలు తీసుకుంటాం.

డ్రగ్స్ పై ఉక్కుపాదం

తెలంగాణలో డ్రగ్స్ అన్న మాట వినిపించడానికి వీలు లేదని మేం సంకల్పం తీసుకున్నాం. డ్రగ్స్, గంజాయి విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. టీ న్యాబ్ కు పూర్తి సహకారం, స్వేచ్ఛ ఇస్తున్నాం. అవసరమైన నిధులు ఇస్తున్నాం. డ్రగ్స్ విషయంలో ఎంతటి వారు ఉన్నా వదిలే సమస్యే లేదు. ఈ విషయంలో వ్యక్తిగతంగా నేను చాలా పట్టుదలతో ఉన్నాను. ఇది మన యువత భవిష్యత్ కు సంబంధించిన అంశం. అందుకే ఉక్కుపాదంతో అణచివేయాలని సంకల్పించాం.

అనుమానం లేదు.. మళ్లీ మేం అధికారంలోకి వస్తాం

మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

టి మీడియా. జూన్ 2,హైదరాబాద్:

తెలంగాణ వస్తుందని ఎవరూ కల కూడా కనలేదు.. 15 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ వచ్చింది.. బీఆర్ఎస్‌ను ఖతం చేస్తామని మాట్లాడుతున్నారు.. ఇవన్నీ టెంపరరీ సెట్‌బ్యాక్స్.. మళ్లీ మేం అధికారంలోకి వస్తాం.. అందులో 100శాతం అనుమానం లేదు.. 25 ఏళ్ల ప్రస్థానమున్న పార్టీని ఖతం చేయగలరా..? పదేళ్లు విపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఖతమైందా.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మనదే అధికారం.. అంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. భరించలేనటువంటి, అమానుషానికి లోనైన తెలంగాణ దుఃఖాన్ని తలుచుకుని బాధపడేవాళ్లమన్నారు. తెలంగాణ అనకూడదని స్పీకర్ స్థానం నుంచి ఉత్తర్వులు జారీచేసిన రోజులను గుర్తుచేశారు. రాజీలేని పోరాటం చేసిన జయశంకర్ తనతో ఉండేవారని.. అన్ని సందర్భాల్లో ఆయన తనతో ఉన్నారని తెలిపారు. కఠోరమైన సిద్ధాంతాలు నమ్మేవాళ్లు కూడా.. ఒక్కోసారి ఆ సిద్ధాంతాలను పక్కనబెట్టి పనిచేయాల్సి వస్తుందన్నారు. 1969లో ఉవ్వెత్తున ఉద్యమం ఎగిసింది.. చాలా మంది పెద్దలు అప్పుడు పోరాటం చేశారు.. వాళ్లను కూడా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోచారం లాంటి వాళ్లు అనేకసార్లు జైళ్లకు వెళ్లారు.. తెలంగాణకు జరిగే అన్యాయాలను జయశంకర్ ప్రశ్నిస్తూ వచ్చారంటూ గుర్తుచేశారు. గొప్ప ఉద్విగ్నభరితమైన క్షణం ఈ రోజు.. అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. వలసలకు, కరెంట్ కోతలకు, ఆత్మహత్యలకు.. చేనేత కార్మికుల ఆకలి చావులకు గురైన తెలంగాణ ఉండేది.. తలుచుకుంటేనే దుఃఖం వస్తుందన్నారు. మనం తెలంగాణకు ఏం చేయలేమా అనే పరిస్థితి ఉండేది.. తెలంగాణ రాష్ట్రం కాదు.. తెలంగాణ మాట అనడమే కష్టంగా ఉండేదన్నారు. తెలంగాణ అనే పదం వాడొద్దని గతంలో స్పీకర్ ఆదేశించారు.. వెనకబాటు ప్రాంతం అనాలని

మిగతా 4 లో

చార్మినార్ అడ్డగా దందాల కలెక్షన్లు

- వ్యాపారం చేయాలంటూ మామూళ్లు ముట్టజెప్పాల్సిందే
- రెచ్చి పోతున్న రౌడీలు

టి మీడియా. జూన్ 2,హైదరాబాద్

మహానగరం అంటే గొప్ప పర్యాటక ప్రదేశాలకు పెట్టింది పేరు.. అదే విధంగా మంచి వ్యాపార కేంద్రంలా కూడా విరాజిల్లుతోంది. ఇక్కడ బతుకుదెరువు కోసం వచ్చి జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఇక్కడ ఉంటారు. మినీ ఇండియాగా విద్య, వైద్యం, వ్యాపారం, ఉద్యోగాలు మొదలైన వాటికి హైదరాబాద్ కేంద్ర బిందువు లాంటిది. అలాంటి ఒక మంచి వ్యాపార కేంద్రంగా భాగ్యనగరంలో ఉన్న ఒక ప్రాంతాన్ని చెప్పాలంటే అందులో ఖచ్చితంగా చార్మినార్ పరిసరాలు. అత్యంత తక్కువ ధరకు దొరికే వస్తువులు, ఇంట్లో ఉపయోగించే సామాగ్రితో పాటు మహిళలకు కావాల్సిన ఎన్నో రకాల వస్తువులకు చార్మినార్ పరిసర ప్రాంతాలే మూలం.చార్మినార్ నీడలో నిలబడి వ్యాపారం చేసుకునే అవకాశం దొరికితే రోజుకి ఊహించనంత సంపాదించుకోవచ్చు. ఆ ఆశ ఉండి, కష్టపడే తత్త్వం ఉండాలే కానీ, దానికి అసలైన పాయింట్ చార్మినార్ పరిసర ప్రాంతాలే. కానీ చార్మినార్ నీడలో నిలబడి వస్తువులు అమ్ముకోవాలంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు.

ఎందుకంటే, ఇక్కడి కొందరు పేరున్న అధికారుల సహాయంతో స్థానిక రౌడీలు రెచ్చిపోతారు. ఆ రౌడీలకు స్థానికంగా వ్యాపారం చేయాలనుకుని అనుకునే వాళ్లు ఖచ్చితంగా మామూళ్లు ముట్టజెప్పాల్సిందే..! జీవితం గడవాలంటే పని చేసుకుని బతుకునే ఇలాంటి వ్యాపారులు ఆ రౌడీల అహంకారానికి తల దించాల్సిందే.. అడిగినంత డబ్బు ఇచ్చి, ఎండా వానా అనుకోకుండా రోజంతా నిలబడి వ్యాపారం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.చార్మినార్ సందర్శనకు వచ్చే చాలా మంది ప్రజలు ఈ ప్రాంతంలోని దుకాణాల్లో ఏమైనా కొనడానికి సహజంగానే ఆసక్తి చూపిస్తారు. చుట్టుపక్కల ఎక్కడా దొరకని కొన్ని ప్రత్యేక వస్తువులు ఇక్కడ అమ్మడం వల్ల సందర్శకులు, స్థానికులు కొనడానికి వెళ్తారు. ప్రత్యేకంగా షాపింగ్ పనుల నిమిత్తమే చార్మినార్ వెళ్లే వాళ్లు కూడా చాలా మందే ఉంటారు. అలా వచ్చే కొనుగోలుదారుల వల్లే ఇక్కడి వ్యాపారులకు మంచి రాబడి. కానీ, షాపుల ముందర నిలబడి అమ్మాలన్నా, చార్మినార్ నీడలో అమ్మాలన్నా స్థానిక రౌడీషీటర్ల దౌర్జన్యంతో అది కుదరట్లేదని అంటున్నారు వ్యాపారస్తులు. పోలీసుల సహకారం లేనిదే తాము ఇక్కడ ఏదీ అమ్మలేకపోతున్నామని, డబ్బులు సంపాదించలేక పూట గడవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చార్మినార్ నీడలో నిలబడి వస్తువులు అమ్ముకుంటే ఏదో ఒకరోజు కోటీశ్వరులు అయిపోవడం ఖాయమని ఇక్కడున్న వ్యాపారస్తులు చెప్తూ ఉంటారు.

కానీ, ఇది పైపైన మాటే.

అసలు పరిస్థితి ఇక్కడ ఎలా ఉంటుందో ఇలాంటి వ్యాపారస్తులు తమ కష్టాల గాథలు చెబితే మనం తెలుసుకోలేం. ఒక వ్యాపారం నిలబడి అమ్ముకునే స్థలం కూడా రోజుకి రూ. 500 నుంచి 1,000 రూపాయలు వరకు కిరాయి కట్టుకొని ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నారు అంటే ఇక్కడ ఏ స్థాయిలో వ్యాపారం జరుగుతుందో మనం అర్థం చేసుకోవచ్చు. కానీ, అవకాశం ఉన్నా ఇలాంటి దుస్థితి వల్ల తమ బతుకు బండి ముందుకు సాగట్లేదని పలువురు వ్యాపారస్తులు అంటున్నారు. అధికారులు, పోలీసులు స్పందించి తగిన చర్యలు తీసుకుని తమకు అండగా నిలబడితేనే తమ కష్టాలు గట్టెక్కుతాయని వేడుకుంటున్నారు.చార్మినార్ ను చూడ్డానికి వెళ్తే అక్కడ అది కనిపించదు. కేవలం హ్యాకర్ మాత్రమే కనిపిస్తారు. చార్మినార్ డెవలప్మెంట్లో భాగంగా చుట్టుపక్కల అభివృద్ధి చేశారు కానీ, ఇప్పుడు హ్యాకర్ మొత్తంగా ఆక్రమించి పర్యాటకులు కనీసం నడిచే దారి లేకుండా కూడా చేశారు. అధికారులు కళ్ళు మూసుకుని నిద్ర నటిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఒక పర్యాటక కేంద్రంలో ఉండాల్సిన తీరు కాకుండా ఇష్టం వచ్చిన రీతిలో చార్మినార్ దగ్గర నడుస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అది పర్యాటకులు కోసం కాదు హ్యాకర్ మొత్తంగా ఆక్రమించేసిన చార్మినార్ ఇది..

అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, -సిక్కింలో ఎస్కేఎం విజయ దుందుభి

మిగతా 4 లో

శ్రీధర్ రెడ్డి హత్య ముమ్మాటికి రాజకీయ హత్యే

మిగతా 4 లో

ఎమ్మెల్సీ ఉపఎన్నికలో.. బీఆర్ఎస్ విజయం

111 ఓట్ల తేడాతో నవీన్‌కుమార్ రెడ్డి గెలుపు

టి మీడియా. జూన్ 2,మహబూబ్‌నగర్ :

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపొందింది.. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిపై.. బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి ఘన విజయం సాధించారు. 111 ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి గెలుపొందారు. ఈ గెలుపుతో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకుంది.. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే ఫలితం వెలువడింది.. బీఆర్ఎస్‌కు -763, కాంగ్రెస్‌కు -652 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి ఒక ఓటు పోలయింది.. 1437 ఓట్లలో 21చెల్లని ఓట్లుగా నిర్ధారించారు. పోలింగ్ జరిగిన రెండు నెలల తర్వాత ఇవాళ కౌంటింగ్ జరిగింది.మార్చి 28న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పది పోలింగ్ కేంద్రాలలో ఎన్నికను నిర్వహించారు. మొత్తం 1,439 మంది స్థానిక సంస్థల ఓటర్లుండగా%% అందులో 1,437 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 99.86 శాతం పోలింగ్ నమోదైంది. సువ్వా నేనా అన్నట్లు సాగిన ఎన్నిక ఫలితం ఏప్రిల్ 2వ తేదీనే రావాల్సి ఉంది.. అయితే.. ఓట్ల లెక్కింపు జరగాల్సి ఉన్న చివరి నిమిషంలో వాయిదా వేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈ ఫలితాల ప్రభావం వాటిపై పడే అవకాశం ఉందని కౌంటింగ్ ను జూన్ 2వ తేదీకి మార్చారు.

తెలంగాణ అధికారిక గీతాన్ని ఆవిష్కరించిన సీఎం

అట్టహాసంగా దశాబ్ది ఉత్సవాలు..

టి మీడియా. జూన్ 2,హైదరాబాద్:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు.. అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని.. సీఎం రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగే వేడుకలకుహాజరైజాతీయజెండానుఆవిష్కరించారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు.. అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని.. సీఎం రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగే వేడుకలకు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణ వందేళ్ల విధ్వంసానికి గురైందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తమ ప్రభుత్వం వచ్చాక పాలనను గాడిలో పెట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. రాష్ట్రం 7 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో ఉందన్న సీఎం.. తెలంగాణ అభివృద్ధి కోసం గ్రీన్ తెలంగాణ 2050 మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామన్నారు. బిడ్డ ఇంట్లో శుభకార్యానికి రావడానికి సోనియాకు

హెూదా అవసరమా అని ప్రశ్నించారు సీఎం. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామన్న రేవంత్ రెడ్డి.. మూసీ సుందరీకరణ పథకం ద్వారా పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా తీర్చిదిద్దబోతున్నామన్నారు. తెలంగాణ అవిర్భావ దినోత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండా ఎగురవేసిన సీఎం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సరిగ్గా 8 గంటలకు శాసనమండలి ఆవరణలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. జాతీయ జెండా ఎగరవేశారు. 8గంటల 45 నిమిషాలకు అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. అంతకన్నా ముందు గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారురాజ్‌భవన్‌లోనూ దశాబ్ది వేడుకలు అట్టహాసంగా సాగాయి. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గవర్నర్ రాధాకృష్ణన్.. జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇక గాంధీభవన్‌లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ జెండా ఎగరవేశారు. పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షితో పాటు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, సేవాదల్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ విజయంపై స్పందించిన కేటీఆర్

టి మీడియా. జూన్ 2,హైదరాబాద్:

మహబూబ్ నగర్ గడ్డపై గులాబీ జెండా ఎగిరింది. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఎమ్మెల్సీ స్థానం గెలుచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేటీఆర్. సీఎం రేవంత్ సొంత జిల్లాల్లో బీఆర్ఎస్ సాధించిన ఈ గెలుపు.. తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో కీలక మలుపు కాబోతుందన్నారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి విజయం సాధించిన ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. పార్టీ విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్క పార్టీ నాయకునికి, ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్యేలకు.. ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపు మా పైన బాధ్యతలు మరింత పెంచింది. ఈ విజయం మరిన్ని విజయాలకు దారితీస్తుందని విశ్వసిస్తున్నామన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేసిన కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న వేళ అద్భుత గెలుపు హర్షణీయం అన్నారు. ఆరునెలల్లోనే కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను ఎత్తిచూపిన ఫలితమిది నాడైనా.. నేడైనా.. ఏనాడైనా.. తెలంగాణ ఇంటిపార్టీ బీఆర్ఎస్ మాత్రమే.. ఈ గడ్డకు శ్రీరామరక్ష అని మరోసారి తేల్చిచెప్పిన శుభతరుణమిదని వెల్లడించారు.

ఏపీలో ఓట్ల లెక్కింపుపై సీఈవో సమీక్ష

టి మీడియా. జూన్ 2,అమరావతి:

రాష్ట్రంలో ఈ నెల 4న చేపట్టనున్న ఎన్నికల ఓట్ల లెక్కింపుపై ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. సచివాలయం నుంచి రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. కచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేందుకు జిల్లాల వారీగా చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు.ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్, పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు, ఈవీఎంలలో పోలైన ఓట్ల లెక్కింపునకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. రౌండ్ల వారీగా ఫలితాల ట్యాబులేషన్, ఎన్‌కోర్‌లో ఫీడ్ చేయడం, అందుకు అవసరమైన ఐటీ సిస్టంల ఏర్పాటుపై సీఈవో పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత ఈవీఎంలను సీల్ చేసే విధానంపై అవగాహన, స్ట్రేట్యూటరీ నివేదిక, రౌండ్ వైజ్ నివేదికలు పంపించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు, ఈ నెల 8వ తేదీ లోపు నివేదించాల్సిన ఇండెక్స్ కార్డు రూపొందించే విధానంపై సూచనలు చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లాల వారీగా ఎన్నికల అధికారులతో సీఈవో సమీక్షించారు.

తెలంగాణ ఇచ్చింది.... తెచ్చింది కాంగ్రెస్సే

- అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం
- అవతరణ వేడుకల్లో రామసహాయం రఘురాం రెడ్డి, రాయల నాగేశ్వరరావు

టి మీడియా. జూన్ 2,ఖమ్మం / కూసుమంచి :

తెలంగాణ ఇచ్చింది... తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే

మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, జూన్ 4వ తేదీన కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అవి సాకారం అవుతాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వనిదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, రఫీదా బేగం, నాయకులు ముస్తఫా, కొప్పెర ఉపేందర్, మందడపు తిరుమలరావు, కృష్ణమూర్తి, మియాభాయ్, కొంగర జ్యోతిర్మయి, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మట్టె గురవయ్య, మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జూకూరి గోపాలరావు, బారి వీరభద్రం, ఇంటూరి పుల్లయ్య, చంద్రమోహన్, వెంకటరత్నం, శాఖమూరి రమేష్, కొదాలి గోవిందరావు, అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, బోడా శ్రావణ్, తమ్మినేని నవీన్, ఏనుగు మహేష్, ఉత్తేజ్, స్వరూప, శ్రీ కళా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, తిరుపతమ్మ, వేములసీత, చంద్రు నాయక్, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, తాళ్లూరి రాము, జిలానీ, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, తోట ప్రసాద్, రమాదేవి, ఎయిర్ టెల్ నరసింహారావు, ఎ.వి.నాగేశ్వరరావు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీలను అమలు చేస్తాం : సోనియా గాంధీ

టి మీడియా. జూన్ 2,ఢిల్లీ:

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఆమె గుర్తు చేశారు. "తెలంగాణ స్వప్నాన్ని నెరవేరుస్తామని 2004లో కరీంగనర్ సభలో హామీ ఇచ్చాం. గడచిన పదేళ్లుగా ప్రజలు మా పార్టీ పట్ల అత్యంత ప్రేమ, అభిమానాలు చూపారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా మా పార్టీ పనిచేస్తుంది. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తాం" అని సోనియా గాంధీ తెలిపారు.

ఎగ్జిట్ పోల్స్‌పై స్పందించిన కేసీఆర్

టి మీడియా. జూన్ 2,హైదరాబాద్ :

లోక్‌సభ ఫలితాల్లో బీఆర్ఎస్ కు ఎన్ని సీట్లయినా రావొచ్చని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. 'ఇవాళ సీఎం సొంత జిల్లాలోనే గెలిచాం. రాకేశ్ రెడ్డి కూడా గెలవబోతున్నారు. లోక్‌సభ సీట్లలో ఎన్ని వస్తాయో చూద్దాం. ఒకడు మనకు 11 వస్తాయన్నాడు. ఇంకొకడు ఒకటే వస్తదన్నాడు. మరొకడు 2-4 అన్నాడు. ఇదో పెద్ద గ్యాంబ్లింగ్ అయిపోయింది. మంచి ఫలితాలు వస్తాయని ఆశిద్దాం. 11 వస్తే పొంగిపోయేది లేదు. 2 వస్తే కుంగిపోయేది లేదు' అని తెలిపారు.

కొడుకును కాల్చి చంపిన కానిస్టేబుల్

టి మీడియా. జూన్ 2,ఒంగోలు :

దారుణం చోటు చేసుకుంది. కన్న కొడుకుని తుపాకీతో కాల్చి చంపాడు ఏపీఎస్పీ కానిస్టేబుల్ కొదుముల ప్రసాద్. గత కొంత కాలంగా మద్యానికి బానిసైన ఏపీఎస్పీ కానిస్టేబుల్ కొదుముల ప్రసాద్..ఒకటో తేదీ కావటంతో తన ఖాతాలో పడ్డ జీతంలో 20 డ్రా చేశాడు. డ్రా చేసిన డబ్బును తనకు ఇవ్వాలని తండ్రిని అడిగాడు కొడుకు శేష సాయి కమల్ (20). డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు శేష సాయి కమల్. తన తండ్రిని జీతం అడగటంతో కోపోద్రిక్తుడైయ్యాడు తండ్రి ప్రసాద్. అనంతరం కన్న కొడుకుని తుపాకీతో కాల్చి చంపాడు ఏపీఎస్పీ కానిస్టేబుల్ కొదుముల ప్రసాద్. ఓల్డ్ ఈవీఎం గోడౌన్ వద్ద సెక్యూర్టీగా ఉన్నాడు.

తెలంగాణ దశాబ్ది వేడుకలు

- జెండా ఆవిష్కరణ చేసిన ఎంపిపి

టి మీడియా,జూన్ 2,మేళ్ళ చెరువు:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు మేళ్ళ చెరువు మండల కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఎంపిపి పద్మా సైదేశ్వరావు అమర వీరులకు జోహార్లు అర్పించి జెండా ఆవిష్కరణ చేసారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... ఎందరో మహానుభావులు,సబ్బండ వర్గాలు, విద్యార్థులు,మాతృమూర్తుల పోరాట పటిమ,కవులు, కళాకారులు, రాజకీయ ప్రముఖులు, నాయకులు, తెలంగాణా జనులు చేసిన పోరాటాల ద్వారానే తెలంగాణ రాష్ట్ర సాధనకు సాకారమైందని, ఇటువంటి బంగారు తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా రాష్ట్ర లో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఎంపిపి పద్మా సైదేశ్వరావు పెన్ను, నోట్ బుక్ లు అందజేశారు. ఈ దశాబ్ది ఉత్సవాలలో మండల పరిషత్ అధికారులు, జెడ్పీటీసీ పద్మా గోవింద రెడ్డి, వైస్ ఎంపిపి గోపిరెడ్డి, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కొట్టె సైదేశ్వరావు, గోవింద రెడ్డి, పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

తీహార్‌కు జైలుకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

- ముగిసిన బెయిల్ గడువు

టి మీడియా,జూన్ 2,ఢిల్లీ:

సీఎం కేజ్రీవాల్ మళ్లీ తీహార్‌కు జైలుకు వెళ్లారు. అయితే జైలుకు వెళ్లే ముందు రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్ముడికి ఘన నివాళి అర్పించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో ఆయన తిరిగి జైలుకు వెళ్లారు. ఈ క్రమంలో తన మంత్రి వర్గం కూడా రాజ్ ఘాట్ వరకు వచ్చి కేజ్రీవాల్?తోపాటు నివాళులు అర్పించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మూడు వారాల పాటు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో తిరిగి ఆయన జూన్ 2న మధ్యాహ్నం 3 గంటలకు జైలుకు వెళ్లారు. అయితే కన్నాట్ ప్రాంతంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి.. స్వామి వారి ఆశీర్వాదానంతరం పార్టీ ఆఫీసుకు వెళ్లనున్నట్లు ప్రకటించారు. తన పార్టీ ఆఫీసులోని ముఖ్య శ్రేణులను కలిసి వారితోపాటు రాజ్ ఘాట్ వద్దకు వెళ్లి నివాళులు అర్పించిన తరువాత తీహార్ జైలుకు వెళ్తానని ఎక్స్ వేదికగా కేజ్రీవాల్ స్పందించారు.మార్చి 21వ తేదీన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అయితే ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు మరో వారం రోజులు మధ్యంతర బెయిల్ గడువు పెంచాలని కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు విముఖత చూపించింది సుప్రీం కోర్టు. స్థానిక కోర్టులను ఆశ్రయించాలని కోరారు రిజిస్ట్రార్. దీంతో వెంటనే.. రౌస్ అవెన్యూ కోర్టులో మధ్యంతర, సాధారణ బెయిల్ ఇవ్వాలని రెండు పిటిషన్లు దాఖలు చేశారు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్. కేజ్రీవాల్ పిటిషన్లను స్వీకరించిన సీబీఐ ప్రత్యేక కోర్టు వాదనలు విన్న తరువాత ఉత్తర్వులు వాయిదా వేసింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులు జూన్ 5కి వాయిదా పడింది. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా నడుచుకుంటామని కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించారు.

హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలి..

- మాజీ పీసీసీ చీఫ్ డా సాకే శైలజానాథ్

టి మీడియా. జూన్ 2,అమరావతి:



ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణకు ఉన్న ఉమ్మడి రాజధాని బంధం నేటితో ముగియునున్న సందర్భంలో మాజీ పీసీసీ చీఫ్ డా సాకే శైలజానాథ్ విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్?ను ఉమ్మడి రాజధానిగా మరో 10 సంవత్సరాలు పొడిగించాలని డిమాండ్ చేశారు. జూన్ 2న తెలంగాణ స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన సమయంలో ఇచ్చిన హామీలు పరిష్కరింపబడకుండానే శాశ్వత ముగింపు పడిందని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో హైదరాబాద్‌ను తెలంగాణకు శాశ్వత రాజధానిగా, ఏపీ రాష్ట్రానికి పదేండ్ల పాటు తాత్కాలిక, ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించిందని ఆయన తెలియజేశారు.విభజన చట్టం సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల రక్షణ బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారన్నారు. ఉమ్మడి రాజధానిలో నివసించే ప్రజల ప్రాణ, ఆస్తి, రక్షణ భద్రతలను కాపాడే బాధ్యతలను గవర్నర్ చేతిలో ఉంటాయన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుండి చాలా మంది ప్రజలు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో తాత్కాలిక నివాసం ఏర్పరుచుకున్నాట్లు వివరించారు. మరి రేపటినుండి ఈ ప్రజల, ఆస్తులు రక్షణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం ఏమేరకు బాధ్యత తీసుకుంటుందని శైలజానాథ్ ప్రశ్నించారు. సెక్షన్-95 ప్రకారం విద్యార్థులకు పదేండ్ల పాటు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించాలన్నారు. ఆర్టికల్ -317 డీ ప్రకారం అడ్మిషన్ల కోటా పదేండ్ల వరకు కొనసాగించాలని, ఎమ్సెట్ సహా 7 రకాల ప్రవేశ పరీక్షల కూడా ఉమ్మడిగా నిర్వహించేవారని ఆయన గుర్తుచేశారు. ఇప్పటి వరకు ఆ పరీక్షల నోటిఫికేషన్లు జూన్ 2కు ముందే విడుదల అయిందని తెలిపారు. దీంతో ఉమ్మడి విద్యార్థి, విద్యార్థినిలకు అవకాశం కలిగిందని శైలజానాథ్ తెలిపారు. ఈ ఒక్క విద్యా సంవత్సరం మాత్రమే ఏపీ విద్యార్థులకు తెలంగాణలో సీట్లు కేటాయిస్తారని, వచ్చే ఏడాది నుండి విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జలాల పంపిణీ గుదిబండగా మారిందని, అపెక్స్ కమిటీలు, నదీ యాజమాన్య బోర్డుల మధ్యే నలుగుతున్నదని చెప్పారు. దీనిపై కేంద్రం ఎటూ తేల్చకపోవటంపై శైలజానాథ్ ఆగ్రహం వ్యక్త పరిచారు. రాష్ట్ర విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లోని ప్రభుత్వ సంస్థలు, పదో షెడ్యూల్‌లోని సంస్థల విభజన తేలలేదన్నారు. 68 సంస్థల విభజనకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ తెలిపినప్పటికీ ఏపీ ప్రభుత్వం ముందుకురాకపోవటంతో వీటి విభజన పూర్తికాలేదని తెలిపారు. ఆస్తుల పంపిణీ వివాదాలు, ప్రభుత్వ కార్యాలయాల స్వాధీనం ఇంకా జరగలేకపోవటం సిగ్గుచేటని చింతించారు. స్థానికత ఆధారంగా ఉద్యోగులను కేటాయించాలని ఉద్యోగసంఘాలు కోరినా ఇప్పటి వరకు ఇరు ప్రభుత్వాలు దానిపై దృష్టి పెట్టకపోవటం దురదృష్టకరమని స్పందించారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. ఇన్ని సమస్యలు పరిష్కారం కాకుండానే హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కోల్పోవడంతో ఆంధ్రప్రదేశ్?కు భవిష్యత్తులో అనే కష్టాలు అలుముకుంటాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదుర్కుంటారని ఆయన తెలిపారు. ఏపీ రాజధానిని నిర్మించుకునే వరకూ హైదరాబాద్?ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అందుకోసం 2014 పునర్విభజన చట్టాన్ని సవరించాలని శైలజానాథ్ పిలుపునిచ్చారు.

అమరుల వీరుల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం

- యస్ ఐ. పరమేష్

టి మీడియా.,జూన్ 2,మేళ్ళ చెరువు:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను జూన్ 2 పురస్కరించుకొని మేళ్ళ చెరువు రక్షకభటుల నిలయం లో యస్ ఐ పరమేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు . ఈసందర్భంగా పరమేష్ మాట్లాడుతూ... అమరుల వీరుల త్యాగం, ఎన్నో బలిదానాలు , , సకల జనుల, సబ్బండ వర్గాల పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకో వడం జరిగిందన్నారు . ఎంతో మంది తల్లుల కడుపుకోత,ప్రాణ త్యాగాల ఫలితంగా ఎందరో మహానుభావులు,కవులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాల ప్రతి ఫలంగా మన తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని, ఈ రాష్ట్ర వివిధ రంగాలలో అభివృద్ధి చెందాలని, దీనికి యువత ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్ను, నోట్ బుక్ లు అందజేశారు.

పంజాబ్‌లో రెండు రైళ్లు ఢీ..

టి మీడియా. జూన్ 2,అమృత్‌సర్:

పంజాబ్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం జరిగింది. పంజాబ్‌లో రెండు రైళ్లు ఢీ కొట్టుకున్నాయి. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్-ఢిల్లీ రైల్వే లైన్‌లోని ఫతేఘర్ సాహెబ్‌లో ఈరోజు తెల్లవారుజామున రెండు రైళ్లు ఢీకొట్టుకున్నాయి. అయితే.. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయ పడ్డారని అధికారులు గుర్తించారు. నివేదికల ప్రకారం, గూడ్స్ రైలు ఇంజిన్ పట్టాలు తప్పింది. ఈ తరుణంలోనే ఆ గూడ్స్ రైలు ప్యాసింజర్ రైలును ఢీకొట్టింది. ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

నేడు నేలకొండపల్లి మండలంలో మంత్రి పర్యటన

టీ మీడియా, మే 2,ఖమ్మం :

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేలకొండపల్లి మండలంలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని కొత్తకొత్తూరు, మంగాపురం తండా, రాయిగూడెం, అప్పలనర్సింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్ధారం, చెర్వు మాదారం, రాజారాం పేట, అజయ్ తండా, భైరవునిపల్లి, తిరుమలాపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పాత కొత్తూరు, చెన్నారం తదితర గ్రామాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు వారి వినతులను నేరుగా మంత్రి పొంగులేటికి అందజేయవచ్చని దయాకర్ రెడ్డి తెలిపారు.

యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

టీ మీడియా, మే 2, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎస్ఎల్ మురళి కృష్ణ హాజరు అయ్యి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం మహాదానం ఆరోగ్యవంతమైన యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని మురళి కృష్ణ తెలియజేశారు. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 20వేలకు మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశామని, వేసవికాలం సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్లో రక్త నిల్వలు తక్కువగా ఉండడంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగామొత్తం 30యూనిట్స్ బ్లడ్ ను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఎస్ ఎల్ మురళీకృష్ణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవితేజ, రాచమాల నాగ నరసింహ, దేవేందర్ యువకులు గవర్నమెంట్ హాస్పిటల్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు

టీ మీడియా, జూన్ 2, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని ఆర్కేపి ఓ.సి, పురపాలక సంఘ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ ఆఫీసులలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు నిండిన సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పుర చైర్ పర్సన్ జంగం కళ,ఆర్కెపి ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.గోవిందరావు ల చ

రాష్ట్ర ఏర్పాటు జరిగినరోజు నే గెలిచాం

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

టి మీడియా,జూన్ 2,మహబూబ్‌నగర్: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో బీఆర్ఎస్ విజయం సాధించడం పట్ల మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పందించారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ%శ% రాష్ట్ర ఏర్పాటు రోజు జూన్ 2నే బీఆర్ఎస్ పార్టీ అద్భుతమైన మెజారిటీతో విజయం సాధించిందని చెప్పారు.ఓట్లు వేసిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. తాము ఈ విజయాన్ని అమరవీరులకు అంకితం ఇస్తున్నామని చెప్పారు. నవీన కుమార్ రెడ్డికి అభినందనలు చెబుతున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయాన్ని ముందే ఊహించామని చెప్పారు. పూర్తి మెజారి బీఆర్ఎస్‌కే ఉందని అన్నారు.గతంలో గోల్ మాల్ చేసి ఎమ్మెల్సీగా గెలిచిన అనుభవం మేరకు రేవంత్ రెడ్డి పోటీ పెట్టారని తెలిపారు. నైతికంగా సంఖ్య లేకున్నా పోటీలో నిలబెట్టారని అన్నారు. ఇప్పటికై భాషను, రాజకీయాలను మార్చుకోవాలని హితవు పలికారు. ఈ ఎన్నిక ఫలితం సీఎం రేవంత్ రెడ్డికి చెంప పెట్టని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున తనకు గెలిపించినదుకు ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

కేరళ అవయవ వ్యాపారం కేసు

- హైదరాబాద్‌లో రాకెట్ కింగ్‌పిన్ అరెస్ట్

టి మీడియా,జూన్ 2,కేరళ : అక్రమ అవయవ వ్యాపారం, దాని సంబంధిత మానవ అక్రమ రవాణా కేసులో హైదరాబాద్‌కు చెందిన రాకెట్ కింగ్‌పిన్‌ను ఎర్నాకులం రూరల్ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) హైదరాబాద్‌లో శుక్రవారం అరెస్టు చేసింది. ఈ కేసులోని నిందితుడు బల్లంకొండ రామ్ ప్రసాద్ (41) అలియాస్ ప్రసాద్ విజయవాడకు చెందిన వ్యక్తి. ఇతన్ని హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో కేరళ సిట్ బృందం పట్టుకుంది. అతన్ని కేరళలోని ఎర్నాకులం జిల్లా పోలీస్ చీఫ్ వైభవ్ సక్సేనా ఈ కేసు గురించి మాట్లాడుతూ.. 'నిందితుడు హైదరాబాద్‌కు చెందిన రాకెట్‌కు మాత్రమే కాదు.. ఇతర రాకెట్‌లలో కూడా సంబంధం కలిగి ఉన్నాడు. ఎందుకంటే అతను గ్రహీతలకు సరిగ్గా సరిపోయేలా దాతలను కనుగొనడంలో సామర్థ్యం కలవాడు. ఈ రాకెట్‌లో పరిశీలించాల్సిన విషయం ఏమిటంటే 60 శాతం దాతల్ని ఆసుపత్రులు కూడా తిరస్కరించలేదు. అవయవాల మ్యాచ్‌ని నిర్ధారించడానికి ప్రారంభంలో హైదరాబాద్‌లోని లేబరేటీస్‌నే ఉపయోగించారు. సాధారణంగా గ్రహీతలకు తగ్గవిధంగా దాతలు దొరకడం చాలా కష్టం. అయితే ఈ కేసులో పాలక్కాడ్‌కు చెందిన దాత షమీర్‌ను గత నెలలో ఇరాన్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే షమీర్ మలయాళీ అని చెప్పుకున్నప్పటికీ అతను తమిళనాడులోని పొల్లాచ్చికి చెందినవాడు. ప్రసాద్ మాత్రమే కాదు.. మధు అనే వ్యక్తికి కూడా ఈ కేసులో సంబంధం ఉంది. మధు ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్నాడు. ఆర్గాన్ డోనార్స్ మధుతో నేరుగా టచ్‌లో ఉన్నారు. వీరికి కావాల్సిన అవసరాలను ప్రసాద్ చూసుకునేవారు' అని సక్సేనా అన్నారు.తాను అవయవాలతో వ్యాపారం చేయడం కరోనా కాలం నుంచి ప్రారంభమైందని ప్రసాద్ పోలీసులకు చెప్పాడు. కానీ అంతకుముందు నుంచే ఈ రాకెట్ నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కోవిడ్ సమయంలో కిడ్నీ దాతనుంచి ఈ రాకెట్ ప్రారంభమైంది. దాతను చూసినప్పటికీ ఆ సమయంలో అతనికి ఆరోగ్యం సహకరించలేదు. కానీ గ్రహీతల కోసం అతను పనిచూస్తూనే ఉన్నాడని పోలీసులు తెలిపారు. దాతల్ని అతను సోషల్‌మీడియా ద్వారానే తెలుసుకునేవాడు. ప్రత్యేకించి ఈ పని కోసం అతను టెక్నాలజీ తెలిసిన కొంతమంది ఉద్యోగులను కూడా నియమించుకున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో మే 21వ తేదీన త్రిసూర్‌కు చెందిన సబిత్ నాసర్‌ను ఇరాన్ నుండి రాగానే కొచ్చి విమానాశ్రయంలో ఎమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని పోలీసులు అప్పగించారు. నెడుంబస్సేరి పోలీసులు సబిత్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఉన్న నలుగురు నిందితుల్లో మధును మినహాయించి ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. మధుని ఇరాన్ నుంచి రప్పించేందుకు చట్టపరమైన చర్యలను ప్రారంభించినట్లు సక్సేనా చెప్పారు.ప్రసాద్‌పై మానవ అక్రమ రవాణా, అవయవాల మార్పిడి చట్టం కింద సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసే అవకాశం ఉంది. ప్రసాద్‌ను కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నారు. ఆ తర్వాత పోలీసులు అతన్ని కస్టడీని కోరనున్నారు.

పల్నాడులో పిడుగుపడి ఇద్దరు రైతులు మృతి

టి మీడియా,జూన్ 2,హైదరాబాద్ : నైరుతి రుతు పవనాల ప్రభావం వల్ల ఏపీలోని రాయలసీమ ప్రాంతంలో వర్షాలు ప్రారంభమయ్యాయి. అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లో రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తుంది. ఉరవకొండ, విడపనకలు, వజ్రకరూరు మండలాల్లో భారీ వర్షతో పలుచోట్ల వాగులు పొంగిపొర్లుతున్నాయి. బూదగవి వంక, పెంచుల పాడు-పొలికి గ్రామాల మధ్య పెద్ద వంక ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. సత్యసాయి జిల్లా కొత్త చెరువు మండలంలో గాలి, వాన బీభత్సం సృష్టించాయి. కొత్త చెరువు-ధర్మవరం ప్రధాన రహదారిలో విద్యుత్ స్తంభం నేలకూలింది . ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కొత్త చెరువు -పెనుగొండ మార్గంలో రైల్వే వంతెన కింద వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. లోచర్ల వద్ద దశాబ్దాల నాటి చింతచెట్టు రోడ్డుకు అడ్డంగా కూలిపోయింది. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలో పొలంలో పనిచేస్తుండగా పిడుగుపడి వీరయ్య, శ్రీనివాసరావు అనే ఇద్దరు రైతులు మృతి అక్కడికక్కడే మృతి చెందారు.

ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఆవిర్భావ వేడుకలు

టీ మీడియా, జూన్2, గోదావరిఖని ప్రతినిధి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆర్ ఎఫ్ సి ఎల్ సీజీఎం ఉదయ్ రజ్జన్స (ఓ%డ%ఎం) హాజరై జాతీయ జెండాను ఎగురవేసి కార్మికులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజహంస మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రసాయన రంగాల వృద్ధి పురోగతిలో ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగుల యొక్క అమూల్యమైన సహకారాన్ని అందించారని ఆయన నొక్కి చెప్పారు. సంస్థ నుండి నిరంతరం మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర మొత్తం యూరియా ఉత్పత్తిలో ఆర్ ఎఫ్ సి ఎల్ 25% దోహదపడుతుందన్నారు. తద్వారా 2013లో 3.6% నుండి 20 24 లో 6.8% కి రాష్ట్రంలో వ్యవసాయ వృత్తికి భారీగా దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఆర్ ఎఫ్ సి ఎల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర విజయాలను వరించుకోవడంలో ఉద్యోగుల ఐక్యత గర్వానికి ఉదాహరణ ఇది తెలంగాణ ప్రగతి శ్రేయస్సు కోసం ఆర్ ఎఫ్ సి ఎల్ యొక్క నిబద్ధతను బలపరిచిందన్నారు. అదే సమయంలో దాని శ్రామిక శక్తిలో స్నేహభావాన్ని పెంపొందించింది అన్నారు. సానుకూల మరియు శక్తివంతమైన పని వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టీ మీడియా,జూన్ 2,జిన్నారం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ధమ్మగౌని రవీందర్ గౌడ్ జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప మండల ఉపాధ్యక్షులు రాజు గౌడ్, గడ్డపోతారు ఎంపీటీసీ జానా బాయమ్మ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎనగండ్ల నరేందర్ మరియు జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలులి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సుష్మా స్వరాజ్ కి ఘన నివాళి

టీ మీడియా మే 2 గోదావరిఖని ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం సుష్మ స్వరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గం ఏజెంట్ల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా పాలించిన మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లిందని, ఎన్నికల కౌంటింగ్ లో భాజపా ఎన్నికల ఏజెంట్లు ప్రతి ఓటు లెక్కింపులో కచ్చితంగా స్పష్టమైన అవగాహనతో పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో చురుగ్గా పాల్గొన్న ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల సంధ్యారాణి, పోశం క్యాతం వెంకటరమణ, కాజీపేట శివాజీ, బండారి కనకయ్య, శరత్ కుమార్ ,సమ్మయ్య, రవీందర్, లక్ష్మీ నరసయ్య, నరహరి, వీర్ల శంకర్, సంపత్, సంతోష్ యాదవ్, రాంబాబు, రమేష్, సంతోష్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో శ్రీశైలం అసెంబ్లీ ఎలక్షన్ అబ్జర్వర్ పూజలు



టీ మీడియా, జూన్ 02, మహానంది: మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని శ్రీశైలం అసెంబ్లీ ఎలక్షన్ అబ్సర్వర్ భగవత్ కిషోర్ మీశ్రా దంపతులు ఆదివారం పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట మహానంది డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న కేసీఆర్..

- కానిస్టేబుల్ కిష్టయ్య కుమార్తెకు ఆర్థికసాయం

టి మీడియా,జూన్ 2,హైదరాబాద్ : తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ మరోసారి ఆర్థిక సాయం చేశారు. కిష్టయ్య ప్రాణత్యాగంతో ఆ కుటుంబానికి అండగా ఉంటానని కేసీఆర్ అప్పట్లో మాట ఇచ్చారు. ఇప్పుడు ఆ మాటను బీఆర్ఎస్ అధినేత నిలబెట్టుకున్నారు. కిష్టయ్య మరణంతో ఆయన కుమారుడు, కూతురిని కేసీఆర్ చదివిస్తున్నారు.ఇప్పటికే ఎంబీబీఎస్ చదివించిన కేసీఆర్ కిష్ణయ్య కుమార్తె ప్రియాంక పీజీ కోర్సు వైద్యవిద్యకి కూడా ఆర్థిక మద్దతు అందించారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన ప్రియాంక ఇప్పుడు పీజీ చదువుకుంటోంది. అయితే, నంది నగర్‌లో కిష్టయ్య కుటుంబాన్ని కలిసిన కేసీఆర్ వారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా కేసీఆర్ అమ్మను కష్టపెట్టకుండా చూసుకోండంటూ కిష్టయ్య పిల్లలకు బాధ్యతను గుర్తు చేశారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణ ఏర్పడిందని ఆయన పునరుద్ఘాటించారు. కేసీఆర్ మమ్మల్ని ఆదుకుంటూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, తమను కంటికి రెప్పలా కాపాడుతున్నరని కిష్టయ్య కొడుకు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. తమ కుటుంబాన్ని ఆదుకున్న కేసీఆర్‌కు కిష్టయ్య కుటుంబం ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలిపింది.

టీఆర్ఎస్ నాయకులు విజయోత్సవ సంబరాలు

టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపు సందర్భంగా వనపర్తి పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాస గృహం దగ్గర పటాసులు కాలుస్తూ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాణిక్యం, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల రాము మున్సిపల్ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ కంచె రవి బండారు కృష్ణ, పెండెం నాగన్న యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, చీర్ల శ్రీనివాసులు చిలక సత్యం, మైనార్టీ అధ్యక్షులు జోయెబ్, విద్యార్థి నాయకుడు, క్రాంతి, దేగమహేశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, డేనియల్, పానుగంటి సురేష్, దేవర్ల నరసింహ, మోహన్ కుమార్ యాదవ్, నందిమల్ల సుబ్బు, గొర్ల ప్రేమ్ కుమార్, ఆరి పాషా, బాబు నాయక్, మండ్ల కురుమూర్తి, ఖదీర్, రహీం, పి. వెంకటేష,మంద రాము, రఘువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి మాధవరెడ్డి రాజు నాయక్, శంకర్ నాయక్ ధర్మశాస్త్రి, భరత్ కుమార్, వజ్రాల రమేష్, ఇంతియాజ్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ఎ ఉద్యమకారులను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.

టీ మీడియా, జూన్ 2,చిన్నంబావి: చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, సింగిల్ విండో చైర్మన్ నరసింహా రెడ్డి, కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, చిన్నంబావి సర్పంచ్ రంజిత్ కుమార్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు పుష్పావతి, మహాదేవ గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ గౌడ్, బిచ్చన్న, కిరణ్ కుమార్ గౌడ్, రాజ్ కుమార్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ అమరవీరులకు నివాళులు

ఎ తెనుగు దయానంద్

టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ%శ% సందర్భంగా ఉద్యమ అమరవీరులకు నివాళులు దయానంద్ ముదిరాజ్ అర్పించారు.ముద. పట్టణంలో వనపర్తి నియోజకవర్గ ఈ సందర్భంగా మాట్లాడరు.తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మొదటగా ఉద్యమకారులకు విద్యార్థి అమరవీరులకు అశ్రునివాళి అర్పించారు. ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా

టీ మీడియా, జూన్ 02, మహానంది: మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో మండల ఉపాధ్యక్షురాలు కుంచెపు లక్ష్మీనరసమ్మ పెద్ద వెంకటేశం దంపతులు నిర్వహించిన గ్రామ దేవతల బోనాల ఉత్సవ కార్యక్రమానికి, వారి ఆహ్వానం మేరకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆదివారం హాజరయ్యారు. సుంకులాపరమేశ్వరి దేవితో పాటు, పలు దేవతామూర్తులకు, పీర్ల స్వాములకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ముందుగా వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, మాజీ మహానంది దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, మండల వైసీపీ కన్వీనర్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి, శివాలయం చైర్మన్ పి. వెంకటరాముడు, గాజులపల్లె వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, కుంచేపు ప్రసాద్, శ్రీనివాసులు, రఘురామిరెడ్డి, అశోక్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ లో పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ , మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, విభూతి నారాయణ, జంపన్న, నక్క రాములు, భాష నాయక్, లక్ష్మీ రవి యాదవ్, జయసుధ, మధు గౌడ్, వినోద్ కుమార్, మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు అన్ని వార్డుల అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టీ మీడియా, జూన్2, ఆత్మకూరు: మున్సిపాలిటీ పరిధిలో ఎం.వి. రామన్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై, తన ఉద్యమ పోరాటాల జ్ఞాపకాలను స్మరించుకుంటూ, కన్నీటి పర్యంతం చెందినఎం.వి.రామన్ పాఠశాల చైర్మన్ మొగిలి శ్రీధర్ గౌడ్. రాష్ట్ర సాధనకై అసువులు బాసిన, అమరవీరులకు నివాళులర్పించారు. పాఠశాల ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ చేసారు.కార్యక్రమాలకు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల చైర్మన్, మొగిలి శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీమతి ఆన్సీ శ్రీధర్. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పితామహుడు జయశంకర్ చిత్రపటానికి, పూలమాలవేసి, వందనం సమర్పించి, జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు. ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

కె.సి.ఆర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన నిరంజన్ రెడ్డి

టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కె.సి.ఆర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నూతన ఎమ్మెల్సీ ఎన్నికను కానుకగా ఇచ్చిన నిరంజన్ రెడ్డి. అభినందించిన కె.సి.ఆర్. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కె.సి.ఆర్ నీ కె.టి.ఆర్ నీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మరో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి,మాజీ ఎం.పి.రావుల. చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.ఎల్.ఎలు బండ్ల.కృష్ణమోహన్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, అంజయ్య యాదవ్, పట్నం.మహేందర్ రెడ్డి తదితరులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె.సి.ఆర్ మాట్లాడుతూ మీ సమిష్టి కృషి,ఐక్యత అంతకు మించి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో ఎప్పటికప్పుడు ఎన్నికల వ్యూహరచన తదితర అంశాలు కలసి వచ్చి పార్టీ ప్రతిష్ఠ నిలబడిందని ఇకపై కూడా మరిన్ని విజయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్

టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో : ఖిల్లా గణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్ పాల్గొని సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఇట్టి జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఎంపిటిసి విజయలక్ష్మి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవజా నాయక్ క్యామ బాలురాజు, జిల్లా మత్స్య కార కమిటీ ఉపాధ్యక్షుడు నరేందర్, బాలరాజు యాదవ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల లింగస్వామి, రవి, నారాయణ, పి యాదగిరి, నవీన్ రెడ్డి , బాల్ రెడ్డి, ప్రభాకర్, చెన్నయ్య, వాసనాగేశ్వర్ ,అజీమ్ గౌస్, ముజాహిద్ జాఫర్ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం

టీ మీడియా, జూన్ 2, ఆత్మకూర్: మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ పట్టణంలో గాంధీ విగ్రహానికి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేశారు, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పది సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న తెలంగాణ రాష్ట్ర అవతార దినోత్సవం అలుపెరుగని పోరాటం చేసిన, తెలంగాణ బిడ్డలు అమరులైన వారిని స్మరించుకుంటూ, ఎందరో త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహేశ్వరి, అశ్విన్ కుమార్, మండ్ల రామకృష్ణ, నాగేందర్,చెన్నయ్య, గడ్డ మీది శీను, మోసిన్ మరియు అధికారులు కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరిని బెదిరించిన కౌన్సిలర్ భర్త



టీ మీడియా,జూన్ 2,జిన్నారం: మండల బొల్లారం మున్సిపల్ పరిధిలో ఓ పార్కు కబ్జాపై కథనం రాసినందుకు ఓ పత్రికలో పనిచేస్తున్న విలేకరిని స్థానిక బిజెపి కౌన్సిలర్ భర్త శ్రీ

మొదటి పేజీ తరువాయి.....

అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ,

-సిక్కింలో ఎస్కేఎం విజయ దుందుభి

టీ మీడియా, జూన్ 2, ఢిల్లీ: అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, సిక్కింలో ఎస్కేఎం విజయ దుందుభిఅరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది. మొత్తం 60 అసెంబ్లీ స్థానాలకు గాను 46 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. నేషనల్ పీపుల్స్ పార్టీకి 5 సీట్లు వచ్చాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి 3 సీట్లు, పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ కి 2 సీట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కి ఒక సీటు, స్వతంత్ర అభ్యర్థులు 3 సీట్లు దక్కాయి. అరుణాచల్ ప్రదేశ్ లో బీజేపీ అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి. ఈటానగర్ సహా పలు ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. కాగా, ఇవాళ ఉదయం 6 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. మే4న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు రానున్న విషయం తెలిసిందే. రెండు రోజుల ముందే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కౌంటింగ్ జరిగింది.

సిక్కింలో రెండోసారి ఎస్కేఎం విజయం

ఇక సిక్కింలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఆ రాష్ట్రంలో అధికార సిక్కిం క్రాంతికారి మోర్చా రెండోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 32 సీట్లలో ఆ పార్టీ 31 స్థానాలను గెలుచుకోగా, సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ ఒకటి గెలుచుకుంది. ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 16 సీట్లు అవసరం. ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ రెనాక్ అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికలలో విజయం సాధించారు.

సింగరేణి ఆధ్వర్యంలో... రాష్ట్ర అవతరణ కార్యక్రమం

-పాల్గొని ప్రసంగించిన సి ఎండి

టి మీడియా,జూన్ 2,హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ పదవ వార్షికోత్సవం సందర్భంగా సింగరేణి చైర్ మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ మాట్లాడరు. ప్రసంగం పాఠం ఇలా..ప్రియమైన సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు వారి కుటుంబ సభ్యులు, గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులకు, పాత్రికేయ మిత్రులకు, సింగరేణి ప్రాంత ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ పదవ వార్షికోత్సవం సందర్భంగా నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను ఈరోజు ఎంతో శుభదినం! తెలంగాణ ప్రజల సుదీర్ఘకాల ఆకాంక్ష నెరవేరిన దినం.తెలంగాణ రాష్ట్ర సాధనలో రాష్ట్ర ప్రజలందరితో పాటు మన సింగరేణి కార్మికులు కూడా సకల జనుల సమ్మెలో పాల్గొని తమవంతు సంఘీభావ పోరాటం చేశారు. వాస్తవానికి "సింగరేణి కార్మికులు ఉద్యమంలో పాల్గొన్న తర్వాతనే తెలంగాణ పోరాటం మరింత పదునెక్కింది. ఉధృతమయింది". సకల జనుల పోరాటం విజయవంతమైయింది. ఫలితంగా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి, దేశంలో ఒక అగ్రగామి రాష్ట్రంగా నిలపడానికి మనందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిశానిర్దేశంలో మన సంస్థ అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ ముందుకు పోతోంది.

మీ అందరికీ తెలుసు. ఈ మార్చి నెలతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మన సంస్థ సింగరేణి చరిత్రలోనే రికార్డు స్థాయిలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించింది. అలాగే సింగరేణి చరిత్రలో అత్యధికంగా 37,500 కోట్ల రూపాయలు టర్నోవర్‌ను గడించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఇంతటి ఘనమైన విజయాన్ని అందించిన యావన్మంది సింగరేణీయులకు, అధికారులకు, ఉద్యోగులకు, వారికి సహకరించిన కుటుంబసభ్యులకు, యూనియన్ నాయకులకు ఈ శుభ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు.

రైతులను మురిపిస్తున్న

తొలికరి మేఘాలు

- తొలకరి రాకతో రైతులు పులకరింత..
- ఎండిన నేలమ్మ సేద తీరుతుంది...

టీ మీడియా, జూన్ 02, మహానంది: ఎండల నిప్పుల్లో చల్లని జల్లులు తొలకరి జల్లుల్లో తనువు పులకింతలు,ఉక్కపోత కు ఉపశమనం కలిగింది. నాలుగు రోజులుగా ఎండలు మరింత తీవ్ర రూపం దాల్చినప్పటికీ ఆదివారం ఉదయాన్నే మేఘాలు చెల్లాటి జల్లులు చలినట్లుగా బట్టలు తడిసినంతగా చినుకులు పడటంతో రైతన్న ఆశల తొలకరి కి మేఘాలు సిద్ధమై వచ్చాయి అంటూ ఆనందాలను వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ శాఖ అధికారులు తెలిపినట్లుగానే, వర్షాలు ఎంతో అనుకూలమైన ఋతువులు, అనుకూలంగా మారుతుండటంతో, పొలాల్లో ఇప్పటికే వివేసవి దుక్కులను చేసి, పలు రకాల పంటలను అనువైన విత్తనాలు చల్లుకోవడానికి, పంటలు వేసుకోవడానికి సిద్ధంగా ఉంచుకున్నారు. భానుడి భగభగలు, వేడిగాలు తగ్గిపోయి, వర్షపు చుక్కలు కోసం, నేలలు నోళ్లు తెరిచి చూస్తున్నాయి. ఎండిన మట్టి ముద్దలు, మెత్తగా మారేందుకు తొలకరి చినుకులు రాగానే, మట్టి సుగంధాలు వెదజల్లడానికి, వానదేవుడి కరుణ కోసం రైతన్నలు, పెట్టుబడుల కోసం అప్పులు చేసి సిద్ధంగా ఉన్నారు. మట్టిని నమ్ముకున్న వారు ఏనాడు చెడిపోలేదన్న, నానుడిని సాకారం చేసుకోవడానికి ఎన్ని పర్యాలు, అప్పులు కుంపట్లు రేగినా, మరో ఏడాది సాగుకు ఆశల సాగు, జూదం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఏడాదేనా మంచి వర్షాలు కురిసి, పొలాలన్నీ సస్యశ్యామలంగా మారి, పాడిపంటలు, ధాన్యపు రాశులతో ప్రతి రైతన్న, ఇల్లు కళకళలాడాలని ఆకాంక్షిస్తూ, తొలకరి వర్షాలకు స్వాగతం పలుకుతున్నారు.

మొదటి పేజీ తరువాయి.....

అనుమానం లేదు.. మళ్లీ మేం అధికారంలోకి వస్తాం

మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

చెప్పారన్నారు.తెలంగాణ కోసం ఎంతోమంది పోరాటం చేశారని.. వారందరూ సదా స్మరణీయులు.. అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. 1969లో ఉద్యమానికి ప్రధాన కారణం ముల్కీ రూల్స్.. అని.. ముల్కీ రూల్స్‌పై విద్యార్థులు, యువకులు పోరాడారన్నారు. ఆ తర్వాత ఉద్యమం సమసిపోయిందన్నారు. ముల్కీ రూల్స్‌పై తెలంగాణకు అనుకూలంగా..సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందన్నారు. ఆ వెంటనే జై ఆంధ్ర ఉద్యమం వచ్చిందన్నారు. అక్కడ కూడా 70 మందికిపైగా చనిపోయారన్నారు. సుప్రీంకోర్టు తీర్పును కూడా కాలరాసి.. రాజ్యాంగ సవరణ ద్వారా ముల్కీ రూల్స్ రద్దు చేశారన్నారు. కనీసం నీళ్ల కోసం మాట్లాడినవాళ్లు కూడా లేరన్నారు. పాలమూరులో సభ పెట్టి పోరాటం చేస్తే.. అప్పుడు జూరాలకు నీళ్లు వచ్చాయని కేసీఆర్ పేర్కొన్నారు. అప్పట్లో కుడి కాలువకు ఫ్రీ..ఎడమ కాలువకు ఛార్జీలు వసూలు చేసేవాళ్లు అని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఎందుకు ఉండాలని.. తాను నిలదీస్తే ప్రభుత్వం దిగొచ్చిందని కేసీఆర్ వివరించారు. ఎగ్జిట్ పోల్స్ పై స్పందించిన కేసీఆర్.. తనదైన శైలిలో మాట్లాడారు.. లోక్ సభ ఫలితాలు ఎలా ఉన్నా.. తెలంగాణకు బీఆర్ఎస్ రక్షణ కవచమన్నారు.ముందుగా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. తెలంగాణ ఏర్పాటై పదేళ్లయిన సందర్భంగా అమరులను స్మరించుకున్నారు. అసాధ్యమనుకున్న తెలంగాణను కేసీఆర్ ఆధ్వర్యంలో సాధించి.. పదేళ్లలో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణను మార్చా మన్నారు. దశాబ్ది వేడుకలను కూడా ఒక్కరోజుకే పరిమితం చేయడం సీఎం రేవంత్ మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు కేటీఆర్..

మొదటి పేజీ తరువాయి.....

శ్రీధర్ రెడ్డి హత్య ముమ్మాటికి రాజకీయ హత్యే

- కాంగ్రెస్ నాయకుల ప్రమేయం లేకపోతే బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు.
- మంత్రి జూపల్లి ని ప్రశ్నించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.
- శ్రీధర్ రెడ్డి, సంతాప సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం,
- బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎల్లేని.

టీ మీడియా జూన్ 2 చిన్నంబావి: మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో గత పది రోజుల కిందట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు శ్రీధర్ రెడ్డి, ని గుర్తుతెలియని కొంత మంది దుండగులు అతి దారుణంగా కిరాతకంగా గొడ్డలి తో కత్తులతో నరికి చంపడం జరిగింది. హత్యకు గురైన బొడ్డు శ్రీధర్ రెడ్డి, దశ దిన కర్మ సందర్భంగా సంతాప సభను లక్ష్మీపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ శాసన సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ శాసన సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, మాట్లాడుతూ హత్య జరిగి దాదాపు 11 రోజులు అవుతున్న ఇప్పటి వరకు విచారణ చేస్తున్నారే తప్ప నిందితులు ఎవరనేది పోలీస్ డిపార్ట్మెంట్ చెప్పనే లేదు. అంటే ఇప్పుడున్న కంప్యూటర్ కాలంలో ఎన్ని టెక్నాలజీలు ఉన్నాయి. కానీ నిందితులను పట్టుకోకుండా కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. పోలీసులు పై చట్టం పై మాకు నమ్మకం ఉందనీ హత్య చేసిన నిందితులను పట్టుకోకుంటే న్యాయపోరాటం చేస్తామని, వారం క్రితమే డీజీపీకి, ఈసీకి ఫిర్యాదు చేశామని ఈ హత్య పైన సిబిఐ ఎంక్వయిరీ విధించాలని అవసరమైతే సుప్రీం కోర్టుకు కూడా వెళ్తామని అన్నారు. శ్రీధర్ రెడ్డి, చాలా మంచి వ్యక్తి అలాంటి వ్యక్తిని చంపాలని ఎలా అనిపించిందని నిలదీశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ బొడ్డు శ్రీధర్ రెడ్డి, ని హత్య చేయడం దారుణమని రాజకీయ హత్య మీద స్పందించని నాయకుడు ఎవరూ లేరని మీరు మీ అనుచర వర్గం హత్య చేయక పోతే ఎందుకు స్పందించలేదు, వాళ్ళ తల్లిదండ్రులను ఎందుకు ఓదార్చలేదని అని అన్నారు. శ్రీధర్ రెడ్డి, తండ్రి శేఖర్ రెడ్డి, పోలీసులకు ఇచ్చిన పిటిషన్ లో మాకు జూపల్లి కృష్ణారావు, ఆయన అనుచరుల పై అనుమానం ఉందని రాస్తే పోలీసులు మంత్రి పేరు తీసివేయాలని ఒత్తిడి చేశారని ఆరోపించారు. హత్య జరిగి 11 రోజులు కావస్తున్న పోలీసులు ఎందుకు నిందితులను పట్టుకోలేదని, పట్టుకోకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు.నిందితుల వెనకాల ఎంత పెద్ద నాయకుడు ఉన్నా, మంత్రి ఉన్న, ముఖ్యమంత్రి ఉన్న కచ్చితంగా నిందితులను పట్టుకోవాలని చెప్పి అన్నారు. లేదంటే మంత్రి పదవికి శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్ష మంది పోలీసులు ఉన్నారని హత్య జరిగిన మండలానికి పది వేల మంది పోలీసులను పంపించి ఎంక్వయిరీ చేస్తే రెండు నిమిషాలలో నిందితులు ఎవర నేది తెలుస్తుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అన్నారు. మంత్రి అనుచరులు హత్య చేయకుంటే ఊరు విడిచి ఎందుకు పోతారు, హత్య చేయకుంటే ఊరిలోనే ఉండవచ్చు కదా అని నిలదీశారు. మంత్రి జూపల్లికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ చేస్తున్న నిజమైన దోషులను పట్టు కునేంతవరకు మిమ్మల్ని వదలమని అన్నారు. ఈ ప్రాంతానికి శాసన సభ్యుడివి, రాష్ట్రానికి మంత్రివి అయి ఉండి ఇప్పటి వరకు కూడా ఈ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రశ్నించారు. ఇలాంటి హత్య రాజకీయాలను ప్రేరేపించడం మంచిది కాదన్నారు.ఏది ఏమైనా నిందితులను పట్టుకునేంతవరకు ఈ యొక్క పోరాటం ఆగదని ఇది రోజు రోజుకు ఇంకా ఉధృతిగా మారుతుందని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు, మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు చెబుతూనే ఉన్నా జూపల్లి కృష్ణారావు, గెలిస్తే కొల్లాపూర్ రణ రంగం అవుతుందని అప్పుడే చెప్పారు దానికి నిదర్శనమే కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇది రెండో రాజకీయ హత్య ఏ పార్టీ అయినా ఎవరైనా సరే రాజకీయ హత్యలను ప్రేరేపించేది తగదని అన్నారు.శ్రీధర్ రెడ్డి, చాలా మంచి వ్యక్తిని చిన్నపిల్లవాని మనస్తత్వం కలవాడని ఈ గ్రామంలో ఎవరిని అడిగినా చెప్తారని అన్నారు.రాజకీయాలకతీతంగా ఈ యొక్క హత్య రాజకీయాలను ఖండిస్తూ నిందితులను పట్టుకోకుంటే చిన్నంబావి మండలాని స్తంభింప చేస్తామని అవసరమైతే పోలీస్ స్టేషన్ను ముట్టడి చేస్తామని ఈ విషయానికి పార్టీలకు సంబంధం లేకుండా అందరం ముందుండి దోషులను పట్టుకునేంతవరకు పోరాటం చేయాలని ఆ పోరాటానికి భారతీయ జనతా పార్టీ ఎప్పుడైనా సరే అండగా ఉంటుందని ఎల్లేని సుధాకర్ రావు, అన్నారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, చిన్నంబావి మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ , జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ, వైస్ ఎంపీపీ పుష్పలత, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, చిన్నారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి, బీఎస్పీ నాయకులు మునిస్వామి, వివిధ పార్టీల నాయకులు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
MEDIA
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను
టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం)కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.
తమ వివరాలు :
పేరు :.....
ప్రస్తుత నివాసం :.....చదువు :.....
సెల్ నెంబర్ :.....